జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 11 నవంబర్ 2025 పేజీలు : 14








2 లో..

### రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి

ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు ప్రత్యేక

# దృష్టి కేంద్రీకరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ఆమె ప్రజావాణి ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. పిర్యాదుపై చర్యలు తీసుకున్నట్లైతే సమాచారాన్ని



కలెక్టర్ కార్యాలయ్యానికి తెలియజేయాలని ఆమె కోరారు. ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లా కేంద్రం నుండి కింది స్తాయివరకు జాప్యం లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 94 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 31 ఫిర్యాదులు, రెవిన్యూ శాఖకు 63 ఫిర్యాదులు వచ్చాయి. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహనిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఇన్చార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదుల్లను స్వీకరించారు.



### ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులకు ఆదరణ పెరిగింది

డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సభ

సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

2వ పేజీ

### వక్ఫ్ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని వినతి..

**రాజాపేట, నవంబర్ 10, (ప్రజా జ్యోతి)**

రాజపేట మండలం పారుపల్లి గ్రామం లోని సర్వే నెంబర్ 184 లోని వక్ఫ్ భూమిని కబ్జా కు గురి కాకుండా చూడాలని గ్రామస్తులు గ్రీవెన్స్ డే లో సోమవారం కోరారు. భూమి మొత్తం సర్వే చేసి, హద్దురాళ్లు నిర్ణయించాలని కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అక్బర్ పాషా, మహమ్మద్ అస్గర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ సాఫీగా

# కొనసాగుతుంది

హైదరాబాద్ నుండి మంత్రులు ధాన్యం పత్తి, మొక్క జొన్న, సోయా తదితర పంటల సేకరణ పై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

6 లో..





2 లో..

### అందెశ్రీకి కొవ్వొత్తులతో ఘన నివాళులు

తెలంగాణ కళాకారుడు, కవి,రచయిత అందెశ్రీ మృతి కళాకారుల లోకానికి తీరనిలోటని సామాజిక వేత్తలు డాక్టర్ జాడి రాజు,ప్రభాకర్లు అన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులకు ఆదరణ పెరిగింది

న్యూయార్క్ మేయర్ గా కమ్యూనిస్టు నాయకుడు

నేపాల్ లో కమ్యూనిస్టులు ఐక్యమయ్యారు

భారత్ లోను కమ్యూనిస్టులంతా ఏకం కావాల్సిన సమయం వచ్చింది

డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సభ

సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 10, (ప్రజాజ్యోతి) : ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజానికి ఆదరణ పెరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. ఇటీవల అనేక దేశాలలో జరుగుతున్న ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ నాయకులను ప్రజలు ఆదరించి ఎన్నుకుంటున్నారని స్పష్టం చేశారు. అగ్రరాజ్యం అమెరికాలో సైతం న్యూయార్క్ మేయర్ గా కమ్యూనిస్టు నాయకుడు మందాని నీ ప్రజలు ఎన్నుకున్నారని గుర్తు చేశారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని భారత్ లోను కమ్యూనిస్టులంతా ఏకం కావలసిన



సమయం ఆసన్నమైందన్నారు. కమ్యూనిస్టులు ఐక్యంగా ఉంటే భారత్ లోనూ ప్రజలు ఆదరిస్తారని గుర్తు చేశారు. ఆ దిశగా అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఆలోచించాలని కోరారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల సంబరాల ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకోసం ఈనెల 19న సంస్థాన్ నారాయణపురం మండలానికి వస్తున్న ప్రచార జాత కు ఘన స్వాగతం పలికి విజయవంతం చేయాలని దామోదర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, కురిమిద్దె శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, మండల కార్యవర్గ సభ్యులు మంచాల జంగయ్య, సురవి నరసింహా, పల్లె మల్లారెడ్డి, నాయకులు ముత్యాల అంజయ్య, కొప్పు సుధాకర్, కొర్ర శంకర్, గుండు నరసింహ, బత్తుల పెంటయ్య, నాను నాయక్, మోత్యా నాయక్, శ్రీను, మారగోని జంగయ్య, బిమనపల్లి గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి

రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది

మానవ తప్పిదాల వల్ల రొడ్డు ప్రామాదాలు జరగకుండా చూడాలి, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో వ్యక్తిగత శ్రద్ధ వహించి పని చేయాలి

ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సిడెంట్లు జరగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యత గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి, దీనివల్ల మనుషుల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయి, రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మానవ తప్పిదాల వల్ల రొడ్డు ప్రామాదాలు జరగకుండా చూడాలి, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో వ్యక్తిగత శ్రద్ధ వహించి పని చేయాలి. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలి, స్కూల్ బస్సుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రతి స్కూలు వాహనానికి సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, బస్సులో సహాయకున్ని తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి, వారి నుండి ఇండెమినెట్ బాండును తప్పనిసరిగా తీసుకోవాలి, ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సిడెంట్లు జరగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలి, ప్రమాదాలను నివారించేందుకు అన్ని వాహనాలకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇటీవల వర్షాల వల్ల చిట్యాల అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్మ్కావడం జరిగింది, ఈ విషయంపై ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖలు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమస్య ఇనుపాముల వద్ద కూడా గుర్తించడం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిపై కూడా తక్షణం స్పందించాలని ఆదేశించారు .మర్రి గూడా బైపాస్ వద్ద రోడ్డుపై గుంతలు పడినందున మొరం వేయించారని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాకు







సంబంధించిన వివిధ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీసు శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు అధికారికంగా తెలియజేయడం జరుగుతున్నదని, వీటన్నిటినిపై తక్షణమే స్పందించి ప్రమాదాలు నివారించాలని, చిట్యాల అండర్ పాస్ వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల నాలుగైదు రోజులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, దీనికి శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. సర్వీస్ రోడ్లు లేకుండా పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేసి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్, వైఎస్ఆర్ చౌరస్తా తదితర చౌరస్తాలలో లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కోరారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ఎమ్ ఆర్టిసి. కె. జానీ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, డీఎస్పీ శివరాం రెడ్డి, పోలీస్ అధికారులు, హాజరయ్యారు.

# అందెశ్రీ కి కొవ్వొత్తులతో ఘన నివాళులు

**మిర్యాలగూడ, నవంబర్ 10,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ కళాకారుడు, కవి,రచయిత అందెశ్రీ మృతి కళాకారుల లోకానికి తీరనిలోటని సామాజికవేత్తలు డాక్టర్ జాడి రాజు,ప్రభాకర్లు అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని అమరవీరుల స్తూపం నుండి సాగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాకారులు కిరణ్ కుమార్,దారం మల్లేష్ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్, రామయ్య లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అందించిన గొప్ప కవి, గాయకుడు అందెశ్రీ అని కొనియాడారు. ఆసు కవిత్వంలో దిట్టగా పేరుగాంచిన అందెశ్రీ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ ఉధృతంగాకొనసాగడానికి అందెశ్రీ పాటలు ఉద్యమకారులను ఆకట్టుకొని,ఉద్యమం వైపు ఆకర్షితుల చేశాయని అన్నారు. అందెశ్రీ ఆశయాలను సాధించాలని పలువురు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో తన గానం ద్వారా ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం వైవు నడిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండల్, చేగొండి మురళి యాదవ్, జయరాజు,వేణు, సత్యనారాయణ, నాగిళ్ళ కొండల్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన కిరణ్



**భువనగిరి నవంబర్ 10**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని అర్బన్ కాలనీ 15వ వార్డ్ కి చెందిన, కోమాకుల భాను ప్రసాద్,గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతూ మరణించారు వారి కుటుంబానికి అండగా నిలబడి 4000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తుపుల సాయికిరణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఎల్లప్పుడూ నిలబడతానని అన్నారు.అలాగే15 వ వార్డులో ఎటువంటి సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని బట్టి సమస్యలను వెంటనే పరిష్కారం చేసేది కృషి చేస్తానని అన్నారు.

# రైఫిల్ షూటింగ్ లో జిల్లా జట్టుకు ఎంపికైన కేంద్రీయ పాఠశాల విద్యార్థులు


**మిర్యాలగూడ, నవంబర్ 10,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ కేంద్రీయ విద్యాలయం కు చెందిన పలువురు విద్యార్థులు రైఫిల్ షూటింగ్ లో జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కర్ర నాని ప్రసాద్ సోమవారం తెలిపారు. అండర్ 14 విభాగంలో బి రిషిక, డి కృతిక, జి సిరి చందన, టి శ్రీలాస్య లు, అండర్ 17 విభాగంలో ఆర్ శివప్రియ, వి కీర్తన, ఏ శ్రీతృదిక, వి మనోజ్ఞ, డి నేత్ర, ఎం నిఖిల్ లు ఎంపికయ్యారు. వీరు రాష్ట్రస్థాయిలో జరిగే రైఫిల్ షూటింగ్ పోటీలలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఎంఈఓ లావూరి బాలు నాయక్ తో కలిసి ప్రిన్సిపాల్ విద్యార్థినులను, పిడి వెంకటరత్నం, పి ఈ టి సతీష్ లను ప్రత్యేకంగా అభినందించారు. ముందు ముందు మరింత ప్రతిభ చూపి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని




ఆకాంక్షించారు.

# రిజర్వాయర్ గేట్ల వద్ద లభ్యమైన డ్రైవర్ మృతదేహం




**గరిడేపల్లి,నవంబర్ 10(ప్రజా జ్యోతి) :**

మండలంలోని మర్రికుంట సమీపంలో ఉన్న సాగర్ ఎడమ కాలువలో ఆదివారం గల్లంతైన లారీ డ్రైవర్ ఈట శ్రీకాంత్(36) మృతదేహం సోమవారం లభ్యమయింది.ఎస్సై చలికంటి నరేష్ ఆధ్వర్యంలో రెస్క్యూ టీం తో గాలింపు చర్యలు చేపట్టారు. మండలంలోని పొనుగోడు రిజర్వాయర్ గేట్ల వద్ద మృతదేహం లభ్యమైనట్టు ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.మంచిర్యాల జిల్లా రాజీవ్ నగర్ కు చెందిన ఈట శ్రీకాంత్ ఆదివారం ప్రమాదవశాత్తు సాగర్ ఎడమకాలలో గల్లంతైన విషయం తెలిసింది.పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పచెప్పనున్నట్లు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# లీగల్ సర్వీసు యాక్ట్ ద్వారా పేదలకు న్యాయం

## కక్షిదారులు ఈ సేవలను వినియోగించుకోవాలి

## సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్

**కోదాడ టౌన్,నవంబర్ 10 (ప్రజా జ్యోతి):**



జాతీయ లీగల్ సర్వీస్ డే సందర్భంగా సోమవారం కోదాడ కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ, 1987లో లీగల్ సర్వీసు యాక్ట్ ఏర్పడి 1995లో అమల్లోకి వచ్చిందని, ఈ చట్టం ద్వారా అందరికీ సమ న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదలకు, సామాన్యులకు న్యాయం చేరువ చేయడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు.రాజీ మార్గాలు, లోక్ అదాలతలు, మధ్యవర్తిత్వం, ఉచిత న్యాయ సహాయం వంటి పలు సేవలు ఈ చట్టం ద్వారా అందుతున్నాయని వివరించారు. జాతీయ స్థాయి నుండి మండల స్థాయి వరకు లీగల్ సర్వీసు కమిటీలు ఏర్పడి, ప్రజలకు న్యాయ అవగాహన కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.చిన్న చిన్న నేరాల కారణంగా జైలులో ఉన్న ఖైదీలకు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు న్యాయ రక్షణ అందించడంలో లీగల్ సర్వీసు అథారిటీ కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య, ఫస్ట్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి. ఉమర్, సెకండ్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్డి. జకీయా సుల్తానా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్. సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య, సిలివేరు వెంకటేశ్వర్లు, బార్ సభ్యులు హుస్సేన్, నవీన్, ఎస్.వి. చలం, దొడ్డ శ్రీధర్, వెంకటేశ్వర్లు, లీగల్ సర్వీసు సిబ్బంది మౌనిక, శైలజ, పారాలీగల్ వాలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు

మిర్యాలగూడ, నవంబర్ 10,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణుడు వీరబాబు వెరికోవినస్స్ వ్యాధితో బాధపడుతూ కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉండటంతో విషయం తెలుసుకున్న బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్, ఉపాధ్యాయ బిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్, గౌరవ అధ్యక్షుడు హనుమంతు,పట్టణ అధ్యక్షుడు రాయంచు నరసింహ, కార్యదర్శి సైదులు, నాగవెల్లి యాదగిరి,రవి సోమవారం వీరబాబు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరబాబు కి 31వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి -నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

**నిడమానూరు,నవంబర్ 10(ప్రజాజ్యోతి):**

నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం అన్నారు.సోమవారం నిడమనూరు మండలం ముప్పారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని దేశంలో







ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యపు ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా దాన్యం కోనుగోలు కేంద్రంలో ఇన్చార్జిలు టార్పాలిన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను చైర్మన్ అంకతిసత్యం ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఖరీఫ్ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని రైతులు తాలు,పొల్లు లేకుండా దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర ..ఏ1ధర 2389,బి రకం ధర 2369లు పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో ముని కృష్ణ, ఏపిఎం నరహరి,ఏఈవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరెడ్డి వెంకట్ రమణ, మార్కెట్ సెక్రెటరీ తోట చందర్ రావు, సం సిబ్బంది,గ్రామ సంఘ బంధం కమిటీ సభ్యులు ఆలంపల్లి పద్మ, దోసకాయల మల్లిక, దోసకాయల ప్రసన్న, చెరుకుపల్లి రమాదేవి,నాగమ్మ, దోసకాయల సతీష్ పలువురు కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు ,గ్రామప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

# లారీ బోల్తా.. ఉల్లిగడ్డల బస్తాలు ఎత్తుకు వెళ్ళిన ప్రయాణికులు

**నార్కట్ పల్లి, నవంబర్ 10 ( ప్రజా జ్యోతి ):**

విజయవాడ ప్రయాణికులునుండి హైదరాబాద్ వెళ్తున్న ఉల్లిగడ్డల లారీ నార్కట్ పల్లి, మండలం ఏపీ లింగోటం గ్రామం వద్ద బోల్తా పడింది. అయితే అటుగా వెళుతున్న ప్రయాణికులు ప్రవర్తించిన తీరు విస్మయానికి గురిచేసింది. ఓవైపు లారీ బోల్తా పడి డ్రైవర్ క్లీనర్ ఇబ్బందుల్లో పడి ఉంటే జనాలు మాత్రం ఒక్కసారిగా లారీ వద్దకు చేరి అందులో ఉన్న ఉల్లిగడ్డల బస్తాలను ఎత్తుకు వెళ్లారు.

# కక్షిదారులు స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి:

## యస్ఐ జి .అజయ్ కుమార్.

**నడిగూడెం, నవంబర్ 10,ప్రజా జ్యోతి**




రాజీమార్గమే రాజ మార్గమని సమన్యాయం సత్వర పరిష్కారం అవుతుందని యస్ఐ జి అజయ్ కుమార్ తెలిపారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో పత్రికల వారితో మాట్లాడుతూ క్షణికావేశంలో, చిన్న చిన్న పొరపాటులతో జరిగిన ఘర్షణలు వలన నమోదైన కేసులను ఈ 15 న కోదాడ కోర్టు నందు నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్ లో రాజి పెట్టుకోవచ్చని తెలిపారు. కక్షిదారులందరూ స్పెషల్ లోక్ ఆదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు.

# పెద్దాపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## కల్లాలలోనే వరి ధాన్యం ఆరబెట్టుకుని రావాలి నాంపల్లి మండల తహసీల్దార్ దేవా సింగ్ వెల్లడి

**నాంపల్లి, నవంబర్ 10(ప్రజా జ్యోతి)**

:మండల కేంద్రంలోని పెద్దాపురంలో వరి ధాన్యం సన్నాలు, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ దేవా సింగ్, హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ గాలెంక ఇందిర రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కల్లాలలోనే వరి ధాన్యం ఆరబెట్టుకుని తాలు లేకుండా ధాన్యాన్ని సెంటర్ కు తీసుకురావాలన్నారు. మధ్య దళారులను నమ్మొద్దని తెలిపారు. ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర పొందాలన్నారు. అనంతరం మండల వ్యవసాయాధికారి బండారు శివ, కోటేష్ మానిటరింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధర రూ. 2389, సాధారణ రకం రూ. 2369, రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అసోసియేషన్ రాజలింగం, ఏఈఓ జగన్, డాక్టర్ విజయ్ కుమార్, భవాని, జి వసుంధర తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

**నార్కట్ పల్లి, నవంబర్ 10 ( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రానికి చెందిన ముప్పిడి కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన ఓంకార్ డయాగ్నొస్టిక్ సెంటర్ ను నార్కట్ పల్లి అయ్యప్ప స్వామి గుడి చైర్మన్ బెల్లి వెంకన్న చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రాపర్తి మోహన్, పర్రెపాటి లింగస్వామి, బైరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, వడ్డేపల్లి నవీన్, నడింపల్లి మహేష్, మంద రవి, బోద నవీన్ పాల్గొన్నారు.



# జిపిఓ లు ప్రజలకు అందుబాటులో ఉండాలి: తహసిల్దార్.



**నడిగూడెం, నవంబర్ 10, ప్రజా జ్యోతి**

గ్రామ పాలన అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటు సేవలందించాలని నడిగూడెం మండల తహాసిల్దార్ రామకృష్ణారెడ్డి కోరారు.నడిగూడెం మండల కేంద్రంలో నడిగూడెం జిపిఓ కార్యాలయ ౦౦ను సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పట్ల రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయకుండా జి పి ఓ లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు గోపాలరావు, మల్సూర్, జిపిఓ లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా న్యాయ మూర్తి జయరాజు

**భువనగిరి నవంబర్ 11**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలోజిల్లా ప్రధాన న్యాయమూర్తి,మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులుఎ.జయరాజు భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి మరియు సీనియర్ న్యాయవాదులు,మధ్య వర్తిత్వ న్యాయ వాదులతో 15.11.2025 రోజున నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశములో జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ పడదగు క్రిమినల్ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు తగిన సహకారం అందిం చాలని,మధ్యవర్తిత్వం ద్వారా కూడా కేసుల పరిష్కారానికి సంబంధిత కక్షిదారులకు సలహాలు అందచేసి,రాజీ పరిష్కారము వలన కలుగు లాభాలను తెలియచేసి జిల్లాలో అధిక కేసుల పరిష్కారానికి పూర్తి సహకారం అందించాలని, ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ముఖ్యంగా రాజీ పడదగు కేసులు,చెక్ బౌన్స్ కేసులు 15.11.2025 రోజున జరిగే ఈ ప్రత్యేక లోక్ అదాలత్




అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా న్యాయవాదులు తగిన సూచనలు సంబంధిత కక్షిదారులకు ఇవ్వాల్సిందిగా తెలియ చేశారు.ఈ కార్యక్రమం లో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి ముక్తిదా , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత, బార్ అసోసియే షన్ అధ్యక్షులు వి వి గౌడ్, ప్రధాన కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# పది లక్షల ఎకరాల భూమి పంచిన ఘనత సీపీఐ పార్టీది

## భారత గడ్డపై సీపీఐకి వందేళ్ళ

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి




**నాంపల్లి,నవంబర్,10(ప్రజా జ్యోతి):**

మండలంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సీపీఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి హాజరై మాట్లాడారు. 2025 డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభకు 40 దేశాల ప్రజాప్రతినిధులు, హాజరు కానున్నారు.బహిరంగ సభకు వేలాదిమంది ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు.1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుంటున్నదని తెలిపారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి, విముక్తికై నిరంకుశ, నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్రా తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేలమంది ప్రాణత్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి 10 లక్షల ఎకరాలకు భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది. ఆనాటి సాయుధ పోరాటమే అనేక ఉద్యమాలకు నెలవయ్యింది. అనేక మంది వీరులకు జన్మనిచ్చింది. ఆ స్పూర్తితోనే నేటికీ తెలంగాణ అంటే పోరాట గడ్డగా బాసిల్లుతున్నది. యూపీఏ-1 ప్రభుత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం, తీసుకురావడానికి సిపిఐ కృషి చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ సుదన బోయిన రమేష్, మండల సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, నేరెళ్ల సైదులు, దండిగా వెంకటయ్య, పల్లె సైదులు, కోరే సత్తయ్య, కౌన్సిల్ సభ్యులు, గిరి స్వామి, కానుగుల మహేష్, మోగుదాల సైదమ్మ, పల్లెటి దశరథ, అగ్గిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు త్రవ్వారు... నిర్లక్ష్యం గా వదిలేశారు...!

## అద్వానపు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని

## కాలనీ వాసుల ఆందోళన

**మిర్యాలగూడ, నవంబర్ 10, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణం లోని నిత్యం రద్దీ గా వుండే నందిపాడు ప్రధాన రహదారి కి తక్షణ మరమ్మతులు చేపట్టాలని శాంతి నగర్ కాలనీ వాసులు సోమవారం ఆందోళన చేపట్టారు. మిషన్ భగీరథ పనులలో భాగంగా మూడు నెలలు క్రితం రోడ్డు తవ్వి కంకర డస్ట్ నింపారని దీంతో నిత్యం దుమ్ము బూడిద తో రాక పోకలు సాగించడం ఇబ్బందిగా మారిందన్నారు. మరోపక్క పెద్ద పెద్ద గోతులు ఏర్పడడంతో వాహనదారులు కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజా



రైస్ మిల్ అపార్ట్మెంట్ నుండి నందిపాడు బైపాస్ వరకు అస్తవ్యస్తంగా మారిన రోడ్డుపై నిత్యం నందిపాడు, ట్యాంక్ తండా, ఐలాపురం గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రాక పోకలు సాగిస్తారని,ప్రజలసౌకర్యం కోసం తక్షణమే సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. లేదంటే మున్సిపాలిటీని ముట్టడిస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో మహేష్, చరణ్, శ్రీను, జానకి, పద్మ, మంజుల,ఝాన్సీ, విజయ, దివ్య, విజయలక్ష్మి, మాజీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నేడే మహా పడి పూజ

**చింతలపాలెం, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానంలో కార్తిక మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేవాలయ చైర్మన్ అంబటి రామకృష్ణారెడ్డి తెలిపిన వివరాల



ప్రకారం, నవంబర్ 11 న ఉదయం 9 గంటలకు ఆంజనేయ స్వామి వారికి ఆకు పూజ, అభిషేకాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 7 గంటల ముప్పై నిమిషాల నుండి కైలాస పరమశివునికి రుద్రాభిషేకం పూజా కార్యక్రమం జరుగుతుంది. అనంతరం రాత్రి 9 గంటల నుండి హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి వారికి మహా పడిపూజ జరగనుంది. ఈ పుణ్య కార్యక్రమాలలో మాలాధారణ భక్తులు, భజన బృందాలు, కోలాట బృందాలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పరవశంలో భాగస్వాములు కావాలని దేవాలయ ఛైర్మెన్ అంబటి రామకృష్ణారెడ్డి కోరారు.

# జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ సాఫీగా కొనసాగుతుంది

**జిల్లాలో ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు 160 కోట్ల రూపాయలు జమ**

**మరో 70 కోట్లు చెల్లించాల్సి ఉందని, ధాన్యం సేకరణ సవ్యంగా జరుగుతుంది**

**జిల్లాలో పత్తి సేకరణలో భాగంగా 23 కొనుగోలు కేంద్రాలకు గాను,15 మిల్లులను ప్రారంభం**

**నవంబర్ నెలలో ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు చేయవలసి ఉంటుంది**

**అధికారులందరూ ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి**

**నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**హైదరాబాద్ నుండి మంత్రులు ధాన్యం పత్తి, మొక్క జొన్న, సోయా తదితర పంటల సేకరణ పై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**నల్గొండ నవంబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ సాఫీగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి మంత్రులు ధాన్యం పత్తి, మొక్క జొన్న, సోయా తదితర పంటల సేకరణ పై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు 160 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, మరో 70 కోట్లు చెల్లించాల్సి ఉందని, ధాన్యం సేకరణ సవ్యంగా జరుగుతున్నదని, ఇటీవల వర్షాలకు దాన్యం సేకరణకు కొద్దిగా ఇబ్బంది కలిగినప్పటికీ ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. 4600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు కొనుగోలు చేశారని



ఆమె వివరించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి పత్తి తేమను పరిశీలించేందుకు 83 తేమ కొలిచే యంత్రాలు కావాలని, ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన ఎల్-1 కేంద్రాలు నల్గొండ లోనే ఉన్నందున వీటిని కొనుగోలు చేసేందుకు అనుమతి కావాలని కోరగా, ఇందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పందిస్తూ తక్షణమే అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో పత్తి సేకరణలో భాగంగా 23 కొనుగోలు కేంద్రాలకు గాను,15 మిల్లులను ఇది వరకే ప్రారంభించడం జరిగిందని, అయితే ఎల్ -1 కేంద్రాలలో 50% కొనుగోళ్లు జరిగితేనే ఎల్-2 కేంద్రాలు ఓపెన్ చేసేందుకు అవకాశం ఉంటుందని, ఎల్ 1, ఎల్ 2 నిబంధనల విషయంపై ఆలోచించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ నవంబర్ నెలలో ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు చేయవలసి ఉంటుందని, అందువల్ల అధికారులందరూ ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి పంపించాలని అన్నారు. అంతకు ముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభం చేయని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఆ ప్రక్రియను వేగవంతం చేయాలని, మిల్లులు, కొనుగోలు కేంద్రాలలో స్థలం, ట్రాన్స్పోర్ట్, హమాలి, సామగ్రి తదితర సమస్యలు రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, పత్రికలలో వచ్చే వార్తలకు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై అవసరమైతే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే



విషయం , పత్తికి సంబంధించి తేమశాతం తగ్గించాలని, స్లాట్ బుకింగ్, ఎల్ వన్, ఎల్ టు నిబంధన వంటి విషయాలపై సిసిఐ చైర్మన్ తో మాట్లాడటం జరిగిందని తెలిపారు. అయితే పత్తి అమ్మే విషయంలో రైతులకు కష్టం, నష్టం లేనివిధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, రైతులకు సౌకర్యంగా ఉండేలా జిన్నింగ్ మిల్లులను ట్యాగ్ చేసేలా ప్రణాళిక రూపొందించాలని, ధాన్యం పత్తి అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, నవంబర్ ,డిసెంబర్ మొదటి మాసం వరకు ముమ్మరంగా ధాన్యం, పత్తి వచ్చే అవకాశం ఉన్నందున కలెక్టర్లు,అడగుకారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మార్కెటింగ్ ఏడి చాయ దేవి, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఎస్ఓ వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# గొర్రెలు మేకలకు మందులు పంపిణీ చేయాలి

**పశువైద్యుల నియామకం చేపట్టాలి**

**తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన జి ఎం పి ఎస్**



**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 10, (ప్రజాజ్యోతి) : గొర్రెల మేకల పెంపకం దారులకు ప్రభుత్వం వెంటనే మందులను సరఫరా చేసి జీవాలకు వైద్యం అందించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల పశువైద్యశాల, తహసిల్దార్ కార్యాలయాల ముందు గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు నరసింహ మాట్లాడుతూ గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులను తాగించి ఆదుకోవాలని అన్నారు. ఇటీవల జీవాలకు పలు రకాల వ్యాధులు సోకుతున్నాయన్నారు. వాటి నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా మందులను సరఫరా చేసి వైద్య సహాయం చేయాలన్నారు. పశు వైద్య డాక్టర్లు సిబ్బంది కొరత వల్ల జీవాలకు సరైన వైద్యం అందడం లేదన్నారు. వీధి కుక్కలు దొంగల వల్ల గొర్రెల మేకల పెంపకం దారులు నష్టపోతున్నారని ఆరోపించారు. జీవాల దొంగలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించాలన్నారు. వీటివల్ల గొర్రెల మేకల నష్టపోతున్నారని వివరించారు. ఈ ధర్నా కార్యక్రమం జి ఎం పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, మండల అధ్యక్ష కార్యదర్శులు గాజుల అంజయ్య, శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జనిగల యాదయ్య, గణం ఐలయ్య, జక్కల యాదయ్య, కుందారపు యాదయ్య, బాతుక భగవంతు, దాసరి జంగయ్య, జెనగల శేఖర్ ,మల్లయ్య, వెంకటేశం, రాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

# సీఎం సహాయక నిధి.. పేదలకు పెన్నిధి

.... మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య

చౌటుప్పల్, నవంబర్ 10 ( ప్రజా జ్యోతి ) సీఎం సహాయక నిధి పేదలకు పెన్నిదని చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలోని 7 గురికి మంజూరు చేయించిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.3,90,500 ల చెక్కులను సోమవారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయం లక్కారంలో లబ్ధిదారులకు చైర్మన్ వెంకటయ్య అందజేశారు. ఈ పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, పాక చిరంజీవి యాదవ్, ఎస్.కె జానీబాబు, తూర్పునూరి రవి గౌడ్, పస్తం గంగారాములు, పెద్దగొని రమేష్ గౌడ్, మలిగె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెలు, మేకలు పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి




**చౌటుప్పల్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి ) :**

గొర్రెలు, మేకలు పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గొర్రెలు, మేకలు పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ పశువుల దావఖాన ముందు ధర్నా చేశారు. జీవాలకు గత రెండున్నర సంవత్సరాల నుండి నట్టల నివారణ మందులు ఇవ్వకపోవడంతో జీవాలు అభివృద్ధి చెందక పెంపకం దారులు అనేక ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయిస్తూ మందులను కొనుగోలు చేస్తూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం తక్షణమే గొర్రెల, జీవాలకు నట్టల మందు వ్యాక్సినేషన్ అందించాలని, మందల వద్దనే వైద్యం చేయాలని కోరుతూ మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, చౌటుప్పల్ మండల అధ్యక్షులు భీమనగొని బాలరాజు, నాయకులు గజ్జి పాండు, గడగోటి జంగయ్య, బాలం పవన్, బెడద ప్రకాష్, బొంత వెంకటేశం, పర్ని శ్రీనురెడ్డి, అరిగే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తి చేయాలి

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్**

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి)**

ప్రపంచ పర్యాటక కేంద్రంగా గుర్తింపు తెచ్చుకున్న భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని చెరువు కట్టపై మినీ ట్యాంక్ బండ్ పనులను ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని చెరువు పనులను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో




పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం భూదాన్ పోచంపల్లికి అనేకమంది విదేశాల నుండి పర్యాటకులు వస్తుంటారు, కనీసం పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూడా పాలకులు విఫలమయ్యారని అన్నారు. హామీలో భాగంగా టిఆర్ఎస్ మాట తప్పింది అని కాంగ్రెస్ ను గెలిపిస్తే మినీ ట్యాంక్ బండ్ నిర్మిస్తామని హామీ ఇచ్చి గతంలో శంకుస్థాపన చేసిన కానీ నామ మాత్రంగా పనులు జరుగుతున్నాయి. వెంటనే స్థానిక శాసనసభ్యులు ఇచ్చిన మాట ప్రకారం మినీ ట్యాంక్ బండ్ పనులను ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక జగన్, జిఎంపిఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ యాదగిరి, సన్నీ, శ్రీకాంత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బస్ జాతను జయప్రదం చేయాలి

## ...ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**చౌటుప్పల్, నవంబర్ 10 ( ప్రజా జ్యోతి ) :**

సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బస్సు జాతను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున అఖిలభారత స్థాయి 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈ సభ విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు జాతాలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ జాతాలలో రెండవ విడత బస్ జాత ఎమ్మెల్సీ సత్యం ఆధ్వర్యంలో 15 వ తేదీన గద్వాలలో ప్రారంభమై 19వ తేదీన చౌటుప్పల్ పట్టణానికి జాత రావడం జరుగుతుందని, ఈ జాతకు పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని అన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్రోద్యమంలో అనేక నిషేధాజ్ఞలు ఎదుర్కొని స్వాతంత్రం మా జన్మహక్కని అనేకమంది వీరులను దేశం కోసం అర్పించిన సిపిఐ పార్టీ ఈ దేశంలో ప్రజా ఉద్యమాలలో అనేక త్యాగాలు చేసిందని, అట్టడుగు వర్గాల ప్రజల తరఫున దోపిడి, పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిందని. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు, ఎంతోమంది రక్తతర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని వారు పేర్కొన్నారు.

ఈ తరుణంలో నిర్వహించే సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాలకు ప్రజలు, శ్రేయోభిలాషులు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, ఎల్లంకి మహేష్, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, రోషణగారి అంజయ్య, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, రొండి నర్సింహా, కడవేరు కౌసల్య, కుంటి పాపయ్య, బోయిని యాదయ్య పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన ఇరువురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**మిర్యాలగూడ, నవంబర్ 10,( ప్రజాజ్యోతి ):**

ధాన్యం సేకరణ నియమాలనుఉల్లంఘించిన మిర్యాలగూడ మండలం,ఆలగడప క్లస్టర్ వ్యవసాయవిస్తరణాధికారిణి అఫ్రీన్ నుఅవంతిపురం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి,ఆలగడప వ్యవసాయ మార్కెట్ ఇంచార్జ్ సి ఈ ఓ కే. సైదులు ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.సన్న రకం ధ్యానాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయకుండా నేరుగా మిల్లులకు పంపించినట్లు వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందించి ఈ విషయంపై విచారణ నిర్వహించాలని జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ కలెక్టర్ ఆదేశించగా,ఈనెల 9 న అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు దాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లి పూర్తి విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసీఓ రికార్డులను పరిశీలించగా, అవంతిపురం -1 ధాన్యం కొనుగోలు కేంద్రానికి 14 మంది రైతులు దాన్యం తీసుకురాగా,బి .అన్నారం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు సైదిరెడ్డి ,సుశీల్ నాయక్ లు వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని తమ పొలం నుండే నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి కే. సైదులును కోరారని, ఇందుకు ఆలగడప క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిణి ఆఫ్రిన్ తో నిర్ధారణ చేసుకున్న అనంతరం అవంతిపురం కొనుగోలు కేంద్రం నుండి ఆ ఇద్దరు రైతులకు సంబంధించిన (750) బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ట్రక్ సీట్ ఇవ్వడం జరిగిందన్నారు.రైతుల పొలాల నుండే నేరుగా ధాన్యం కొనుగోలు చేసి మిర్యాలగూడలోని శ్రీ శివ సాయి రైస్ ఇండస్ట్రీస్ కు పంపించినట్లు తన నివేదికలో పేర్కొన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. తన మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్ దింపుకోవడమే కాకుండా, అనుమతి సీట్ జారీ చేయడంతో ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తయిందని పేర్కొన్నారు.కాగానిబంధనల ప్రకారం రైతులు పండించిన ధాన్యం ముందుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన తర్వాత అక్కడ అన్ని అంశాలు పరిశీలించిన మీదట ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాల్సి ఉండగా, ఈ ప్రక్రియ,నిబంధనలను ఉల్లంఘించి క్షేత్రస్థాయి నుండే ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ట్రక్ సీటు జారీ చేసినందుకుగాను విచారణనివేదిక ,రికార్డుల ఆధారంగా వారిద్దరిని తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. సస్పెన్షన్ ఉత్తర్వులు అమలులో ఉన్నంతవరకు ముందస్తు అనుమతి లేకుండా కార్య స్థానం వదిలి వెళ్ళకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం సేకరణలో ఇలాంటివి మళ్లీ చేస్తే ప్రభుత్వ సర్వీస్ నుండి తొలగించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.

# చెత్త కుప్ప లో నవజాత శిశువు మృతదేహం

### కుక్క లాక్కేళ్తుండగా గమనించిన స్థానికులు అక్రమ అబార్షన్ల కు నిదర్శనమంటూ ఆరోపణలు



**మిర్యాలగూడ, నవంబర్ 10,( ప్రజాజ్యోతి ):**

ఆడపిల్లను వదిలించుకోవాలన్న అమానవీయమా.. తప్పుదు



పనులు బయటపడకుండా గుట్టుగా పరువు కాపాడుకునే కుటిలయత్నమో తెలియదు కానీ.. నెలలు నిండని నవజాత శిశు వు చెత్త కుప్ప పాలు కాగా, అది వీధి కుక్కల పాలైన అమానవీయ సంఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో సోమవారం కలకలం రేపింది.పట్టణంలోని విద్యానగర్ కు వెళ్లే సబ్ జైల్ రోడ్ లో వీధికుక్క శిశువు మృతదేహాన్ని చుట్టిన కవర్ నోట కరుచుకొని వెళ్తుండడంతో స్థానికులు గుర్తించి, అనుమానంతో కుక్కను తరిమి వేయడంతో కవరులో నెలలు నిండని నవజాత శిశువు మృతదేహంబయటపడింది. వెంటనే వారు వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శిశువు మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. విచారణ చేపట్టారు.ఆడ శిశువు కావడంతోనే అబార్షన్ చేసి శిశువు మృతదేహాన్ని చెత్తకుప్పలో పారవేసి ఉంటారని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనతో దేశవ్యాప్తంగా అబార్షన్ చేయటాన్నినిషేధించినప్పటికీ, గుట్టు చప్పుదు కాకుండా కొంతమంది వైద్యులు అబార్షన్ చేస్తున్నారనడానికి ఇది నిదర్శనంగా ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన టిఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక దేవ బిక్షం



**మఠంపల్లి నవంబర్ 10 (ప్రజాజ్యోతి)**

మఠంపల్లి మండలం పెదవీడు రెవిన్యూ పరిధిలో గల అమరేశ్వరీ సిమెంట్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న 540 సర్వే నెంబర్లు 46 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణ గురించి సూర్యాపేట జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగినది అని టిఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక దేవభిక్షం అన్నారు.సర్వే నెంబర్ 540 లో కొంతమంది దొంగ పాస్బుక్కులు పుట్టించి మూడు ఎకరాల 30 గంటలకు ఇండ్ల ప్లాట్లకు గాను మిగతా భూమిని అక్రమ చేసుకొని వ్యవసాయం పండించుకుంటున్నారనీ,ఈ విషయమై పలుమార్లు రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి, జిల్లా కలెక్టర్ సూర్యాపేట కి, ఆర్డిఓ హుజూర్నగర్ కి, తాసిల్దార్ మఠంపల్లి కి ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని,ఈ యొక్క భూమి గతంలో కామాక్షి సిమెంట్ ఫ్యాక్టరీకి లీజుకిచ్చినందున అక్కడ ఫ్యాక్టరీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు నడపనందున మరల ఈ యొక్క భూమిని ప్రభుత్వానికి రిటర్న్ ఇవ్వడం జరిగినది దానిని దృష్టిలో పెట్టుకున్న కొంతమంది వ్యక్తులు ఈ భూమ్మీద కన్నేసి అక్రమణం చేయటం మొదలు పెట్టినారనీ, ఈ భూమిపై గతంలో ప్రస్తుత పౌరసరఫరాల,ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలో పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు ఈ భూమిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని అప్పటి కలెక్టర్కు రిటర్న్ పూర్వకంగా లెటర్ ఇవ్వడం జరిగినది అయినప్పటికీ ప్రభుత్వ అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేయడం జరిగినది.ఇకనైనా తక్షణం ఈ భూమిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వ భూమిని దళితులు ఆక్రమిస్తే వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్న ఈ తరుణంలో మరి ఇంత 46 ఎకరాల భూమిని కోట్ల రూపాయలు విలువ చేసే ఈ భూమిపై ఎందుకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవటం లేదు తెలియజేయాలి.ఇకపై ఈ భూమిపై చర్యలు తీసుకోకపోతే రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రెటరీ,జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్ పై లోకాయుక్తలో రియాజ్ చేయనున్నట్లు తెలియజేసినారు.

### సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య శక్తికి తొలిమెట్టు - కాసాల



చండూరు , నవంబర్ 10 ( ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకై సమాచార హక్కు చట్టం వినియోగించుకోవాలని సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య శక్తికి తొలి మెట్టు అని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. చండూర్ పట్టణానికి చెందిన మల్లోజు కిరణ్ కుమార్ కు స.హ. చైతన్య వేదిక మునుగోడు డివిజన్ అధ్యక్షుడిగా సోమవారం నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కాసాల సూచన మేరకు ప్రజాహితం కోసమై సమాచార హక్కు చట్టం అమలు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఘనంగా లాల్ శా వలి బాబా దర్గా పంఖ ఊరేగింపు

### ముఖ్య అతిధిగా పాల్గొన్న భువనగిరి బ్రదర్స్

**భువనగిరి,నవంబర్ 10**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లో గత వారం రోజులుగా ఉర్సు ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవా లలో భాగంగా పట్టణం లోని సమద్ చౌరస్తా వద్ద గల దర్గా హజరత్,లాల్ శా వలి బాబా



రహేమతుల్లా అలై దర్గా వద్ద పంఖ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పంఖ కార్యక్రమం అనంతరం దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించ డం జరిగింది.ఈసందర్భంగా దర్గా ముతవల్లి ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన,భువనగిరి నియోజక వర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మున్సిపల్ కమిషనర్ కి పోలీస్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే లాల్ శా వలి బాబా దర్గా,ఆశీస్సులు భువనగిరి పట్టణ ప్రజలపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమం లో నాయబ్ ముత వల్లి ఎండీ, ఇస్తియాక్ అహ్మద్,ఉర్సు ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు ఎండీ ఆబెద్ అలీ ఎండీ సిరాజ్ సయ్యద్ విఖార్ఎండీ అంజద్ అహ్మద్, ఎండీ ఖాజా భాయ్ ఖాజా పాషా,ఎండీ వసీమ్ ఎండీ రాషేద్ ఎండీ సయ్యద్ ఆదిల్,ఎండీ బాబా ఎండీ, ఇంరోజ్ తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ లింగారెడ్డి జన్మదిన వేడుకలు

## పాల్గొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి జానారెడ్డి



**నాగార్జునసాగర్ నవంబర్ 10 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నల్గొండ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ లింగారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి



జానారెడ్డి,సోమవారం నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్గొండ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు,ఈ జన్మదిన కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా జానారెడ్డి ముందుగా లింగారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు ఆ తరువాత సాలువాతో ఘనంగా సాలువాతో సన్మానించారు, అనంతరం ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయనను ఆశీర్వదించారు ఈ వేడుకల్లో హలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,పగడాల నాగరాజు,ఓబిసి అధ్యక్షులు ఉంగరాల శ్రీను,పట్టణ నాయకులు సురేష్,రత్నం,పార్టీ సోషల్ మీడియా నాయకులు,బాను,కాశీం, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సేవలతో రైతుల ఆదరణ పొందాలి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## నూతన రైస్ ఇండస్ట్రీ ప్రారంభం

**మిర్యాలగూడ, నవంబర్ 10,( ప్రజాజ్యోతి ):**

నాణ్యమైన సేవలతో రైస్ ఇండస్ట్రీ రైతుల ఆదరణ పొందాలని కోరారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ). సోమవారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం లో నూతనంగా నిర్మించిన రేవంత్ అండ్ సుమంత్ రైస్ ఇండస్ట్రీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మిల్లు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అన్ని రకాలుగా సేవలు అందించి మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమాలు కాంగ్రెస్ నాయకులు సజ్జల రవీందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ గుడిపాటి నవీన్, సతీష్ రెడ్డి, బి ఎల్ ఆర్ బ్రదర్స్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# రైతులను మోసం చేస్తున్న రైసు మిల్లులు

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం



**రామన్నపేట నవంబర్ 10 ప్రజా జ్యోతి**

సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాట్లాడుతూ నిన్న మునిపంపుల గ్రామంలో రైతుల ధాన్యం లారీలను నాగారం వాసవి రైస్ మిల్ వద్ద ఖాళీ చేయడానికి వెళ్ళగా రైస్ మిల్లు వారు ఖాళీ చేసుకోవడం లేదు రైతులు అధికారులకు తెలియజేయగా మండల అగ్రికల్చర్ అధికారులు రైస్ మిల్ వద్దకు వెళ్లి లారీ లోడును దిగుమతి చేసుకోవాలని మిల్లు యజమానికి తెలపగా మిల్లు యజమాని లారీలో ధాన్యంలో తాలు ఉన్నదని ముక్క పాయ ఉన్నదని ఆ ముక్క పాయ వల్ల ఆరు నెలల తర్వాత మా యొక్క రైస్ మిల్లులకు నష్టం జరుగుతుందని మేము దించుకోమని కరాకండిగా తెలియజేయడం జరిగింది రైతులు దించుకోవాలని రైస్ మిల్పై ఒత్తిడి చేయగా రైస్ మిల్లు వారు ఒక్క లారీ ధాన్యం లోడుకు 10 పది క్వింటాళ్లు కట్ చేసుకుని దించుకోవడం జరిగింది దీనితో గ్రామానికి చెందిన రైతులు బీసీ యాదయ్య కూనూరు లింగస్వామి గాది కృష్ణ పావిరాల నరేష్ కంబాలపల్లి కిరణ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందడం జరిగింది కావున వాసవి రైస్ మిల్ యజమానిపై వెంటనే చర్యలు తీసుకొని ఎలాంటి కటింగ్ లేకుండా ఆగి ఉన్న లారీలను వెంటనే దించుకొని రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైస్ మిల్ వద్దా ధర్నా కార్యక్రమం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండ రంగారెడ్డి ఏసబోయిన భిక్షం కొసని అంజయ్య నక్క సత్తయ్య నల్ల సైదులు కరెంకొండ గోవర్ధన్ అక్కెనపల్లి మల్లయ్య వంగాల సంపత్ గట్టు శేఖర్ రేముడాల వెంకన్న వంగాల బాబు వంగాల సాయి మెడబోయిన నరేష్ గట్టు బన్నీ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందెశ్రీ కి ఘన నివాళుల్లు

రామన్నపేట నవంబర్ 10 ప్రజా జ్యోతి

ప్రముఖ కవి గేయ రచయిత తెలంగాణ రాష్ట్రీయ గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందెశ్రీ కీ రామన్నపేట మండలం నీరునెముల గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి అనంతరం సామాజిక కార్యకర్త నోముల యాదగిరి మాట్లాడుతూ 1961 జులై నెల 18 వ తేదీన వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో అందెశ్రీ జన్మించారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో తెలంగాణ సమాజాన్ని తట్టి లేపిన అందెశ్రీ, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించి తెలంగాణ ప్రజలకు అందించారు తెలంగాణ గేయం కోట్లాదిమంది ప్రజలను తట్టిలేపింది తన రచనలలో మరో అద్భుతమైన పాట వారు మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అని మానవ సంబంధాలను గుర్తు చేస్తూ ఇలాంటి ఎన్నో అద్భుతమైన పాటలు రచించారు ఆయన మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల సత్య ప్రకాష్, నాగటి మహేష్, చిప్పలపల్లి రామచంద్రం, సుర్వి రాకేష్, నోముల సైదులు, మానుపాటి రాములు, నోముల శంకర్, సుర్వి వెంకన్న, చిప్పలపల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# అజరామరుడు ప్రజాకవి అందెశ్రీ

## - అందెశ్రీ మరణం సమాజానికి తీరనిలోటు డాక్టర్ రామ్మూర్తి యాదవ్

## - ఆనాడు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ని ప్రశంసించిన అందెశ్రీ

**/సూర్యాపేట:**

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆవిరళ కృషి చేసిన తెలంగాణ ఉద్యమ వాగ్గేయకారుడు తెలంగాణ రాష్ట్ర గేయంతో పాటు ఎన్నో పోరాట, ఉద్యమ గేయాలను రచించి ప్రజలను పోరాటానికి సిద్ధం చేసిన అందెశ్రీ (అందె యల్లయ్య) మరణం తెలంగాణ సాహితీ, కళా సాంస్కృతిక రంగానికి వారి కుటుంబానికి తీరని లోటని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఓ సభలో డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ప్రసంగం సాగిన తీరు సమాజానికి స్ఫూర్తినిచ్చే విధంగా ఉందని ఆనాడు అందెశ్రీ తనను ప్రశంసించారని గుర్తు చేసుకున్నారు. వైద్య వృత్తితో పాటు సామాజిక సేవారంగంలో కూడా రాణించాలని తనకు సూచించినట్లు తెలిపారు. అందెశ్రీ మరణం సమాజానికి తీరనిలోటని ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరుతూ.. వారికి సంతాపం తెలిపి అందేశ్రీ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జూలూరుపాడు కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

సోమవారం జూలూరుపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యా స్థాయి, వసతి, భోజనం రోజువారీ జీవన విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు.కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేకంగా క వంటగదిలో వంట కోసం ఉపయోగించే సామాగ్రిని, వంట పాత్రలను, పదార్థాల నిల్వ పద్ధతులను, ఆహార తయారీ సమయంలో పాటిస్తున్న పరిశుభ్రతా ప్రమాణాలను వివరంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భాగంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశాంతమైన, భద్రమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థుల అభ్యాసంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.అలాగే, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, మౌలిక సదుపాయాల పరంగా ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బోధన బోధ నేతల సిబ్బంది విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా జీడి కంటి సీతారాముల కల్యాణోత్సవం.









**యాదగిరిగుట్ట నవంబర్ 10(ప్రజా జ్యోతి):**

శ్రీ వీరాచల జీడి కంటి సీతారాముల కళ్యాణం ఉత్సవ వేడుకలు కళ్యాణ మహోత్సవ వేడుకలు సోమవారం కన్నుల పండుగగా జరిగాయి. ఆలయ ధర్మకర్తలు ఏం శ్రీశైలం, ఆలయ పూజారి గట్టు శ్రీనివాసాచార్యులు, భార్గవ, మురళీధర్, శ్రీరంగం వారి బృందం చే అంగరంగ వైభవంగా శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం జరిపించారు. స్వామివారి కల్యాణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కళ్యాణాన్ని వీక్షించారు. సీతారాముల కరుణ కటాక్ష కృప ప్రజలందరికి ఉండాలని వేడుకున్నారు. ఈ వేడుకలకు చిలుకూరు గుట్ట చైర్మన్ శ్రీధర్ బాబు ఏసీపీ భీమ్ శర్మ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఎమ్మార్పీ రవీందర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై శ్రావణ్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివ,ఆలయ ధర్మకర్త లు పసునూరి ఉపేందర్,బి నరేష్, తదితరులు పాల్గొన్నారు

# దొంగతనాలు, దౌర్జన్యాలు చేసిన ఆరుగురు నిందితుల అరెస్టు

## మూడు బైకులు, బంగారు ఆభరణాలు స్వాధీనం

## చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి

**చౌటుప్పల్, నవంబర్ 10 ( ప్రజా జ్యోతి ) :**

పలు రాబరీలు, దొంగతనాలు, దౌర్జన్యాలు చేసిన ఆరుగురు నిందితులని పట్టుకుని, వారి వద్ద









నుండి మూడు మోటార్ బైకులు, ఒక బంగారం ఛైను, ఒక పుస్తెల త్రాడు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ కు తరలించినట్లుగా చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. దొంగతనాలు, దొంగల వివరాలను సోమవారం రాత్రి ఏసీపీ వెల్లడించారు. ఏసీపీ కథనం ప్రకారం వలిగొండ లోని బీరప్ప గడ్డకు చెందిన కల్లెం శ్రీను ఏ డాన్ శ్రీను ఏ భోంగిర్ శ్రీను (32), భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి దంతూరి పవన్ (25), చౌటుప్పల్ పట్టణంలోని శివాజీ నగర్ కాలనీకి చెందిన కల్లెం సాయికుమార్ (23), వలిగొండలోని సాయి నగర్ కాలనీకి చెందిన గడికె భరత్ (22), చౌటుప్పల్ పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన కామాధుల తిరుపతి (21), చౌటుప్పల్ పట్టణంలోని రత్నా నగర్ కు చెందిన పస్తం మల్లేష్ ఏ మల్లిఖార్జున్ (24) లు ఒక మూటగా ఏర్పడి పలు దొంగతనాలు, దౌర్జన్యాలకు పాల్పడుతుండడంతో బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులను పట్టుకొని కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ వారిని రిమాండ్ కు తరలించినట్లుగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తో పాటు పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.



